manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 233 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 26.02.2025




# మహా ముస్తాబు

- సోమన్న ఆయలంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- నేడు సిద్దులగుట్టలో శివ కల్యాణం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**పాలకుర్తి/బచ్చన్నపేట, మన చౌరస్తా :**

మహా శివరాత్రి ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రాలను అందంగా అలంకరించారు. భక్తుల దర్శనం కోసం ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. మంగళవారం రాత్రి నుంచే భారీగా భక్తులు ఆయా ఆలయాలకు పోటెత్తారు. ప్రముఖ దివ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వరలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మరో వైపు బచ్చన్నపేట మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కొడవటూరు సిద్దులగుట్ట సిద్ధేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణానికి భారీ ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలలో మంగళవారం ఆలయంలో మహా న్యాసపూర్వక ఏకాదశరుద్రా భిషేకం, బిల్వార్చన, మంగళ హారతి, మంత్రపుష్పం, దీర్ఘప్రసాద వితరణ, రుద్రహోమం నిర్వహించారు. శతరుద్రా భిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను ప్రధానార్చకులు ఓంనమఃశి వాయ ఆధ్వర్యంలో ఆర్చక బృందం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ చిందం వంశీ, చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, బి.మల్లారెడ్డి, ఇమ్మడి తిరుపతి రెడ్డి,



వల్లాల సత్యనారాయణ, ఇర్ల శివరాములు, సుత్రేమి రామకృష్ణ, మంతపూరి రాములుగౌడ్, బాలబాస్కర్, నేరేల్ల రాజేష్, రావుల భిక్షపతి, కాసిరెడ్డి శ్రీనివాస్, పెలివెల్లి వెంకటయ్య, కిసరి రమేష్ ముదిరాజ్, అర్చకులు ఎం.సంఘ మేశ్వర్, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది లక్మికాంత రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సోమన్న ఆలయంలో...

జనగామ జిల్లా పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్షీనరసింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలి రోజు గణపతి పూజతో పాటు బ్రహ్మోత్సవాల ప్రారంభం ధ్వజరోహణ, ఇతరత్రా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈవో మోహన్ బాబు ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను పలు శాఖల అధికారులు పర్యవేక్షించారు. పోలీసులు ప్రత్యేక బందోమస్తు చేపట్టారు. గుట్ట పైకి వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి శివరాత్రి సందర్భంగా చేపట్టి మహాన్నదానం కార్యక్రమాలను పరిశీలించారు. ఏసీబీ నర్సయ్య, సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐలు పవన్ కుమార్, లింగారెడ్డి పాల్గొన్నారు.



## టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## ఎంపీడీవో.. గింపీడీవో కుచ్ జాన్తానై..

4

- పాలకుర్తి ఎంపీడీవోకు పరాభవం



## ఆరేళ్లు నిబద్ధతతో పనిచేసిన

4

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి

General News



# టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- **పరీక్షలు జరిగే ప్రదేశాల్లో 144 సెక్షన్ అమలు**
- **జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ పదో తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు 41 సెంటర్లలో మొత్తం 6,238 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున 41 సిట్టింగ్ స్క్వాడ్ లు, 41 చీఫ్ సూపరింటెండెంట్లు, 41 డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు సందేహాల నివృత్తికి 9000293231, 9989544981 కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డీఈఓ రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిరంతరం జరగాలి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ వెనుక ఉన్న 33/11 విద్యుత్ ఉపకేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం సందర్శించి నిర్వహణ తీరును విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయం, సాయినగర్, జ్యోతినగర్, కలెక్టర్ ఆఫీస్, సూర్యాపేట రోడ్ల విభాగాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు వివరిస్తూ జిల్లాలో 78 సబ్ స్టేషన్లు ఉన్నాయని, సమర్ధవంతంగా పనిచేస్తున్నాయన్నారు. అనంతరం కలెక్టర్ రికార్డులను పరిశీలిస్తూ ఆన్లైన్ విధానం చేపట్టాలన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను అడిగి తెలుసుకున్నారు. లాగ్ బుక్ నిర్వహించాలన్నారు. విద్యుత్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కలెక్టర్ వెంట ఆపరేషన్ డీఈ లక్ష్మీనారాయణ రెడ్డి, టెక్నీకల్ డీఈ గణేష్, ఏడీఈ జనగామ ఆపరేషన్స్ వేణుగోపాల్, పట్టణ ఏఈ 2 పి.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్‌ను పకడ్బందీ ఏర్పాట్లు

పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన వచ్చే నెల రెండో తేదీ నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసం నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.



# విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** ముస్త్యాల తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు హుస్నాబాద్ షీ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి చేర్యాల సిఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసానాలకు దూరంగా ఉండాలని నైతిక విలువలతో కూడుకున్న విద్యను అభ్యసించాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాల గురించి, బాల్యవివాహాలు, ఇవిటీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మొదలైన నిమిషాల గురించి, డయల్ 100 ప్రాముఖ్యత గురించి,సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలో అనే అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.గంజాయి తన మత్తు పదార్థాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలనిసూచించారు.ఎవరైనా వేధించిన,రోడ్డుపై అవహేళనగా మాట్లాడిన డయల్ 100,సిద్దిపేట షీ టీం నెంబర్ 8712667434 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిక్షం,ఉపాధ్యాయులు,హుస్నాబాద్ ఈ టీం బృందం సదయ్య,హెడ్ కానిస్టేబుల్,మైల కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల శాశ్వత దాతకు సన్మానం

**చేర్యాల, మన చౌరాస్తా :** మండలంలోని ముస్త్యాల గ్రామ పాఠశాలకు శాశ్వత ధాత అయిన ఎన్నారై ప్రతాపరెడ్డి దంపతులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండరి పద్మలత తో పాటు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మలత మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడ రిపేరు, పాఠశాల గదులకు రంగులు వేయించి వాటికి భద్రత కల్పించారని అన్నారు. ఇలాంటి దాత యొక్క సేవలు మరువలేనివని పాఠశాలకు ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని తెలపడం హర్షనీయమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెరిగిన మల్లన్న ఆదాయం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమరవెల్లి మల్లికార్జున స్వామి ఆదాయం గత జాతర ఆరో వారం కంటే ఈసారి 7,85,106 రూపాయలు పెరిగింది. గత సంవత్సరం శనివారం 4,18,183 రూపాయల ఆదాయం రాగా ఈ సంవత్సరం శనివారం 3,67,625 రూపాయలతో 50,558 రూపాయలు తగ్గింది. అయితే ఆదివారం గత సంవత్సరంతో పోల్చుకుంటే 6,92,019 రూపాయలు పెరగగా సోమవారం సైతం గత సంవత్సరంతో పోల్చుకుంటే 1,43,645 రూపాయల ఆదాయం పెరిగింది. దీంతో గత సంవత్సరం తో పోల్చుకుంటే ఆరవ వారపు ఆదాయం 7,85,106 రూపాయలు పెరిగిందని ఆలయ వర్గాలు తెలిపాయి.



# జర్నలిస్టులపై దాడులను అడ్డుకుంటాం

- ముులుగు కలెక్టర్ దివాకర
- టీఎస్ జేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా పత్రాలు అందజేత..

**ములుగు, మన చౌరాస్తా :** జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అడ్డుకునేందుకు ఓ కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అందచేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు ఈరోజు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నీ కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరియు విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గుర్రై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు గల సమస్యలను మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్,ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్ అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గండ్రత్ విజయకుమార్,పెండెం భిక్షపతి,చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చేర్యాల, మన చౌరాస్తా :** విద్యార్థులే ఉపాధ్యాయులై జరుపుకునే స్వపరిపాలన దినోత్సవం మంగళవారం మండలంలోని ఆకునూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యాశాఖ అధికారులుగా,ఉపాధ్యాయులుగా ఒకరోజు వ్యవహరించి తమ విధులను నిర్వర్తించారు. ఈ సందర్భంగా డిఈఓగా వ్యవహరించిన అందే అశ్వంత్ పాఠశాలను, రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులను పలు ప్రశ్నలు అడిగారు. ఇలా మిగిలిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన సందర్భం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడిచెల్మి అయోధ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంత గౌరవప్రదమైందో తమకు ఈరోజు తెలిసిందని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తోట్ల రాజేశ్వరి, గౌరవ సభ్యుడు అందే అశోక్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రాధాబాయి, సమ్మయ్య, ప్రేమ్ కుమార్, నరేష్, రాజయ్య, సరోజినీ దేవి, భవానీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వానం

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** కొడ్వటూరు స్వయంభు సిద్దేశ్వర స్వామి మహా బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మాజీ సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. బుధవారం రోజు రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రానున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు, సామాజికవేత్త చల్ల శ్రీనివాసరెడ్డి , ఎంపీటీసీల పోరం మండలం మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, ఎండి షబ్బీర్, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి రైతులను ఆదుకోవాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**వరంగల్ , మన చౌరాస్తా:** ఇప్పటికే పూర్తి స్థాయిలో రైతుబంధు , రుణమాఫీ , సన్నధాన్యానికి మద్దుతు ధర రాక అన్నదాతలు పడుతున్నారని మద్దతు ధర చెల్లించి కనీసం మిర్చి రైతులకైనా ఆదుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెఫెడ్ ,నాఫెడ్ ద్వారా ఎంత భరించైన తేజ మిర్చిని క్వింటా రూ. 25వేలకు కొనుగోలు చేయాల్సింది నన్ను స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మిర్చి ధరలు పడిపోయి ఆందోళన చేస్తున్నారు. వారికి సంఘీభావంగా బీఆర్ ఎస్ పార్టీ అగ్ర నాయకులు మార్కెట్లను సందర్శించారు. మార్కెట్ నుండి మిర్చి యార్డ్ లో కొనుగోలను పరిశీలిస్తూ రైతుల కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసామని రైతులు చెబుతున్నారని అన్నారు.




# ఐఐటీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి లోని కార్మెల్ కాన్వెంట్ విద్యాలయంలో మంగళవారం 9వ తరగతి విద్యార్థులకు ఐఐటి గ్రాడ్యుకేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రముఖ మోటివేషన్ కార్యకర్త జోసెఫ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పట్టాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తొలిత తల్లిదండ్రులే గురువులని వారి పర్యవేక్షణ అన్ని నేర్చుకుంటారన్నారు. పదో తరగతి వరకు విద్యార్థులను కంటికి రెప్పల కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువుల పై ఉందన్నారు. మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రిన్సిపల్ లెజ్ బెత్, ఉపాధ్యాయులు వేణు కుమార్ ఆరిఫ్ తిరుమల్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహా చండీ యాగం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలంలోని ఎద్దుగూడెంలోని శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం సప్తమ వార్షికోత్సవం సందర్భంగా మహా చండీ యాగం నిర్వహించారు. మంగళవారం నిర్వహకులు ఎద్దు ప్రభాకర్ తో పాటు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ యాగం చేపట్టారు. 111హోమ గుండాలతో కూడిన ఈ యాగాన్ని వైదిక నిర్వహకులు కొడకండ్ల రాధాకృష్ణ శర్మ, గ్రామపురోహితుల అర్చపల్లి శ్రీకృష్ణ శర్మ నేతృత్వంలో గురుపూజతో ప్రారంభమైన గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వరణం, మంతపారాధన, ఆవాహిత దేవత పూజ, శ్రీ యంత్ర పూజ, శ్రీ చండీ పారాయణం, మహా మంగళహారతి యోగినిబలి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం ఆలయ పరిసరాలు, ఆలయ ప్రాంగణం భక్తిభావంతో పరవశించిపోయింది. సాయంత్రం నవార్ణ జపం, మంగళ హారతి, రజోపచారపూజ వేద మంత్రోచ్చారణలు నడుమ జరిగాయి. చండీ పారాయణాలు, హవనాదులు చేస్తూ చండీ యాగం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. మహాచండీ యాగం అనంతరం శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం కమిటీ మహా అన్నదానం నిర్వహించారు.





# ఆరేళ్లు నిబద్ధతతో పనిచేసిన

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



**జనగామ, మన చౌరాస్తా :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు ప్రజాసమస్యల పట్ల స్పందించినందునే ఉపాధ్యాయుల అభిమానాన్ని చూరగొన్నానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో టీపీటీఎఫ్ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధన రాజకీయాలకు, నిబద్ధతతో పని చేసే వారికి మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పనిచేసిన ఆరు సంవత్సరాలు నిజాయితీగా, నిబద్ధతతో పనిచేశానని తెలిపారు. ఉపాధ్యాయ, విద్యా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో మండలిని ఉపయోగించుకున్నానని చెప్పారు. కొంతమంది అభ్యర్థులు కులం, మతం పేరుతో విభజించాలని చూస్తున్నారని, ఇంకా కొందరు డబ్బులు పంపిణీ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి అనైతిక పనుల ద్వారా ఎమ్మెల్సీ గా ఎన్నిక కావాలని చూస్తున్నారన్నారు. ఇది ఉపాధ్యాయులను అగౌరవ పరచడమే అన్నారు. 27న జరిగే ఎన్నికల్లో తన సీరియల్ నంబర్ 4 కు ఎదురుగా 1 నెంబర్ వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం అలుపు లేకుండా కృషిచేసి, అనేక సమస్యలు పరిష్కరించిన అలుగుబెల్లిని నర్సిరెడ్డిని మరోసారి మండలికి పంపాలన్నారు. సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, మదూరి వెంకటేష్, టీపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, అంకూషావలి తో పాటు జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, టీపీటీఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, కృష్ణ శ్రీరాములు, కృష్ణ మూర్తి, వసంత్ నాయక్, రాజిరెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పోలీసా.. మజాకా!

## ఎంపీడీవో గింపీడీవో జాన్తానై..

- పాలకుర్తి ఎంపీడీవోకు పరాభవం
- ఎండలో నిలబెట్టిన పోలీసు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తిలోని సోమేశ్వరాలయంలో మహా శివరాత్రి జాతర వైభవంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా పాలకుర్తి ఎంపీడీవో ఆవుల రాములు విధులకు వెళుతుండగా.. ఓ పోలీసు అధికారి అడ్డుకున్నారు. అరగంట పాటు మండల స్థాయి అధికారిని ఎండలో నిలబెట్టారు. అంతేకాక ఆ పోలీసు కుర్చీలో కూర్చొని ఎంపీడీవోని విధులకు వెళ్ళనీయకుండా అడ్డుపడ్డారు. విధులకు వెళ్లాలని ఎంపీడీవో ఆయనతో ఎంత సేపు చెప్పిన వినకుండా బారికేడ్లు తొలగించలేదు. వాహనాలను అనుమతించే ప్రసక్తే లేదని కరాకండిగా చెప్పి కూర్చున్నారు. మండల స్థాయి అధికారుల వాహనాలను కూడా



వెళ్లనీయకుండా అడ్డుకోవడంపై సామాజిక మాధ్యమాలలో ఈ అంశం చక్కర్లు కొడుతోంది.

## పూల రవీందర్ ను భారీ

# మెజార్టీతో గెలిపించాలి

**పాలకుర్తి , మన చౌరాస్తా :** ఈనెల 27న జరగబోయే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ బిడ్డ పూల రవీందర్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జీ కాసోజు బ్రహ్మాచారి అన్నారు. మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులను కలసి ప్రశించే గొంతుక పూల రవీందర్ కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు వారు మాట్లాడుతూ బీసీ అభ్యర్థులను గెలిపించి చరిత్ర సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ఎల్ విజయ్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులు సంఘటితం కావాలి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు సంఘటితం కావాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో వైశ్య సత్రంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రేణికుంట గణేష్ గుప్తా, యువజన విభాగం అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షులు ఇరుకుల్ల రామ కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అగిర్ వెంకటేష్, రాజకీయ కమిటీ చైర్మన్ చింతల రవి కుమార్ తో కలిసి జిల్లాలోని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్చి 04న జరిగే ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికలలో జిల్లాకు చెందిన 31 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తనకు ఓటు వేసి గెలించాలని కోరారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల ఐక్యతకు, అభివృద్ధికి, రాజకియంగా ఎంతో మంది నాయకులను తీర్చిదిద్దానని, ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వం స్థలం కేటాయించేందు తను కృషి చేశానని, దాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. తెలంగాణలోని ఆర్యవైశ్య మహాసభలో సభ్యత్వం పెంచానని, తాను గెలిచాక మరింత మంది సభ్యుల సభ్యత్వం సేకరించి పటిష్ట పరుస్తానని అన్నారు. అనంతరం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నకర్, జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, జిల్లా వ్యవస్థపాక కన్వీనర్ మంచాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హారినాథ్,జిల్లా కోశాధికారి మంకాల నవీన్ కుమార్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గంప కృష్ణ మూర్తి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మంకాల నాగరాణి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తడక లింగ మూర్తి, జిల్లా యూత్ అధ్యక్షులు మంకాల నాగేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాంకాల శంకర్ లింగం, మండల అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.